# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

సోమవారం MONDAY 31.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 275 ‖ వెల (Price) రూ.6.50 | విదియ


సోమవారం, సూర్యోదయం: 6-11, సూర్యాస్తమయం: 6-29. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: విదియ ఉదయం 9-11 వరకు, తదుపరి తదియ తెల్లవారుజామున 5-42 వరకు. నక్షత్రం: అశ్విని పగలు 1-45 వరకు. వర్జ్యం: పగలు 10-11 నుంచి పగలు 11-36 వరకు. రాహుకాలం: ఉదయం 7-44 నుంచి ఉదయం 9-16 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-44 నుంచి పగలు 1-33 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: ఉదయం 7-23 నుంచి ఉదయం 8-48 వరకు. రేవతి కార్తె పగలు 2-01 గంటలకు.


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


• కాళ్లు, చేతులు బంధించి...



తమ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాలనుకున్న పాపానికి విద్యార్థులపై రేవంత్ సర్కారు విరుచుకుపడింది.

*పండుగ పూట పోలీసులతో వీపులు పగులగొట్టించింది. వర్సిటీలో వందలాదిగా మోహరించిన పోలీసులు అడ్డువచ్చిన విద్యార్థినల్లా లాఠీలతో గొడ్డును బాదినట్టు బాదుతూ కాళ్లు, చేతులు బంధిస్తూ.. జుట్టుపట్టి జంతువుల్లా ఈడ్చుకెళ్లి వాహనాల్లో ఠాణాలకు తరలించారు.*

బట్టలు చిరిగిపోతున్నాయని ఆడపిల్లలు రోదిస్తున్నా పట్టించుకోకుండా గుంజుకెళ్లారు. దాదాపు 200 మందిని అరెస్ట్ చేసి వివిధ స్టేషన్లకు తరలించారు. ఆదివారం వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను చదును చేసేందుకు పోలీసు పహారాలో అధికారులు పనులు మొదలు పెట్టగా అడ్డుకోబోయిన విద్యార్థులపై ఇలా కర్కశత్వాన్ని ప్రదర్శించారు. › 2



# జుట్టుపట్టి.. ఈడ్చుకెళ్లి!

## విద్యార్థులపై విరుచుకుపడ్డ పోలీసులు.. పండుగపూట అట్టుడికిన హెచ్‌సీయూ

- వర్సిటీలో 400 ఎకరాలను చదును చేసేందుకు వచ్చిన అధికారులు
- వందలాది పోలీసుల పహారాలో పదుల సంఖ్యలో జేసీబీలతో పనులు
- అడ్డుకున్న విద్యార్థులను లాఠీలతో గొడ్లను బాదినట్టు కొట్టిన ఖాకీలు
- బట్టలు చిరుగుతున్నా గొరగొర లాక్కెళ్లి వాహనాల్లో పడేస్తూ వీరంగం
- 200 మందికి పైగా అరెస్ట్ చేసి సిటీలోని పలు ఠాణాలకు తరలింపు
- అరెస్టులను ఖండిస్తూ యూనివర్సిటీ ఎదుట బైఠాయించిన విద్యార్థులు
- విడుదల చేసేదాకా కదిలేది లేదని పట్టు.. భారీగా పోలీసుల మోహరింపు
- పోలీస్‌స్టేషన్లలో విద్యార్థులకు ఎమ్మెల్సీ దాసోజు, శ్రీనివాస్‌గౌడ్ పరామర్శ

### రాష్ట్రంలో పోలీసుల అరాచకం

- ప్రభుత్వ అణచివేత తీవ్రమైంది.. దమనకాండ విపరీతంగా పెరిగింది
- ప్రభుత్వ విధానాలపై నిరసన తెలిపే ప్రతి గొంతుకనూ బంధిస్తున్నరు
- ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే రాహుల్ స్పందించాలి: కేటీఆర్ › 2



భూమి చదును పనులను అడ్డుకుంటున్న హెచ్‌సీయూ విద్యార్థినిని చుట్టుముట్టి బలవంతంగా వ్యాన్‌వైపు లాక్కెళ్తున్న మహిళా పోలీసులు



## 'అతిథు'లపై నిషేధం!

### ఓయూలో మరో వివాదం

- అనుమతి లేకుండా సదస్సులకు ఎవరినీ పిలవొద్దని వీసీ సర్క్యులర్
- పోస్టర్ రూపొందించే ముందే అనుమతి తీసుకోవాలని హుకుం
- వీసీ వైఖరిపై గవర్నర్‌కు ఔటా లేఖ

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 30: ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు జారీ చేసిన మరో సర్క్యులర్‌పై వివాదం రాజుకుంటున్నది. ఓయూలో అన్ని రకాల ఆందోళనలను నిషేధిస్తూ 15 రోజుల క్రితం జారీ చేసిన సర్క్యులర్‌పై విద్యార్థి సంఘాలు ఇప్పటికే ఆందోళనలు కొనసాగిస్తున్నాయి. అంతలోనే మరో › 2వ పేజీలో



తెలంగాణ భవన్‌లో పంచాంగకర్త రాజేశ్వర సిద్ధాంతితో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చిత్రంలో ఎంపీ సురేశ్‌రెడ్డి, శాసనమండలిలో బీఆర్‌ఎస్ పక్ష నేత సిరికొండ

## రాష్ట్రంలో పాలన కుంటుపడుతది

- ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య విభేదాలు
- ఎన్నిక ఏదైనా బీఆర్‌ఎస్‌కు విజయం తథ్యం
- పంచాంగ పఠనంలో రాజేశ్వర సిద్ధాంతి
- తెలంగాణ భవన్‌లో ఘనంగా ఉగాది ఉత్సవాలు
- కేటీఆర్ సహా బీఆర్‌ఎస్ ముఖ్యనేతల హాజరు

హైదరాబాద్, మార్చి 30 (నమస్తే తెలంగాణ): విశ్వావసు నామ తెలుగు సంవత్సరంలో తెలంగాణలో పాలన కుంటుపడుతుందని, ప్రభుత్వ పథకాలు అంతంతమాత్రంగానే అమలవుతాయని, తద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నదని పంచాంగకర్త రాజేశ్వర సిద్ధాంతి ఉద్ఘాటించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఘనంగా ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, రాజ్యసభ సభ్యుడు సురేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు › 3వ పేజీలో

### పడకేసిన పల్లె ప్రగతి

- ఉపాధి హామీ పనులకు నిధులు ఇవ్వని కేంద్రం
- ప్రతీ గ్రామంలో 10 నుంచి 50 లక్షల పనులు › 11
- 29 నుంచి పనిచేయని ఉపాధి నమోదు సైట్

# రైతు భరోసా పడ్డదా?

## రైతులకు రేవంత్ సర్కారు ఇచ్చిన గడువు నేటితో ముగింపు



- మార్చి 31 నాటికి రైతులందరికీ ఇస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్
- మాటపై నిలబడతారా? చెయ్యిస్తారా?
- ఇప్పటివరకు నాలుగు ఎకరాలకే జమ
- మిగిలిన రైతులకు భరోసా అందేనా?

హైదరాబాద్, మార్చి 30 (నమస్తే తెలంగాణ): రైతుభరోసా పంపిణీకి ప్రభుత్వం పెట్టుకున్న డెడ్‌లైన్ సోమవారంతో ముగియనున్నది. దీంతో ప్రభుత్వం ఈసారైనా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందా? లేక మళ్లీ మాట తప్పుతుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జనవరి 26న రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుభరోసాతోపాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించారు. మార్చి 31 వరకు ఈ పథకాలన్నింటినీ అమలు చేసి లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లోనూ, సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ నెలాఖరు వరకు రైతులందరికీ రైతుభరోసా పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఈ గడువు సోమవారంతో ముగియనున్నది. రైతుభరోసాపై ప్రభుత్వం పదే పదే మాట తప్పుతున్నదనే అసంతృప్తి రైతుల్లో ఉన్నది. తొలుత ఎకరానికి రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి, దీనిని రూ.12వేలకు తగ్గించారు. గత వానకాలం రైతుభరోసాను › 10వ పేజీలో

### రైతుభరోసా త్వరలోనే వేస్తం

- హుజూర్‌నగర్‌లో సీఎం రేవంత్
- మార్చి 31లోపు 90% పూర్తి చేస్తం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- సీఎందో మాట, మంత్రిదోమాట
- నాట్లప్పుడు అందాల్సిన సాయం
- కోతలు మొదలైనా అందని వైనం
- రైతులకు కాంగ్రెస్ మళ్లీ ధోకా › 10
- అన్నదాతల్లో తీవ్రమైన నైరాశ్యం

### మరో కౌలు రైతు ఆత్మహత్య

దిగుబడులు రాక.. అప్పులకు తాళలేక..

నాగర్‌కర్నూల్ జిల్లాలో విషాదం › 10

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 466**

### పత్తి రైతులకు విత్తన పోటు

- ఒక్కో ప్యాకెట్‌పై రూ.37 పెంచిన కేంద్రం › 10
- ఈ సీజన్‌లో రైతులపై రూ.74కోట్ల ఆర్థిక భారం



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### గవర్నర్‌తో రేవంత్ భేటీ › 11

మంత్రివర్గ విస్తరణపై చర్చలు!

### ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్నబియ్యం

- ప్రతి పేదవాడికీ కడుపు నిండా అన్నం
- చరిత్రలో ఈ పథకం నిలిచిపోతుంది
- హుజూర్‌నగర్ సభలో సీఎం రేవంత్
- సన్నబియ్యం పంపిణీ ప్రారంభం
- మంత్రి ఉత్తమ్ సహా గుత్తా, గడ్డం ప్రసాద్, మంత్రులు, ఎమ్మెల్యేల హాజరు › 11



• సర్కారు ఉగాది కానుక

### మందెయ్.. చిందెయ్

- గ్రామీణ జిల్లాల్లో 25 కొత్త బార్లకు నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం
- రోజుకు 170 కోట్ల ఆదాయం లక్ష్యం
- ఎలక్షన్ కోడ్‌తో హైదరాబాద్‌లో బ్రేక్

హైదరాబాద్, మార్చి30 (నమస్తే తెలంగాణ) : ఉగాది పండుగ రోజున పంచాంగ శ్రవణం కంటే ముందే రేవంత్ సర్కారు మందుబాబులకు,మద్యం వ్యాపారులకు మత్తెక్కించే కబురు చెప్పింది. తెలంగాణ గ్రామీణ జిల్లాల్లో 25 కొత్త బార్ అండ్ రెస్టారెంట్ల ఏర్పాటుకు అనుమతిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. హైదరాబాద్‌లో లోకల్ బాడీ ఎలక్షన్స్ కోడ్ అమలులో ఉండటంతో, కోడ్ ముగిసిన తర్వాత జీహెచ్‌ఎంసీ పరిధిలోని బార్లకు నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారు. జనాభా ప్రాతిపదికన బార్ లైసెన్స్ ఫీజు నిర్ధారించారు. మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల్లో రూ.30 లక్షలు, మిగతా జిల్లాల్లో రూ.42 లక్షల చొప్పున బార్ లైసెన్స్ ఫీజు ఫిక్స్ చేశారు. దరఖాస్తు ఫీజు › 11వ పేజీలో




### సొరంగమార్గంలో మరో 4 షీర్ జోన్లు

- మొత్తం మార్గంలో 11 జోన్లు
- 6 జోన్లు దాటి టన్నెల్ పనులు
- ప్రమాదకరంగా 7వ జోన్ › 3
- సొరంగ నిర్మాణంపై సందిగ్ధం

### 'పాత' అందాల్లోకి ప్రయాణం! › 7

టైమ్ ట్రావెల్ ఫీచర్ తెచ్చిన గూగుల్



# 2 సెంటర్లు.. 74 మంది ర్యాంకర్లు

"టాప్ 10లో ఏడుగురు ఓసీలే

ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం

## కోఠి ఉమెన్స్ కాలేజీలోనివే 2 కేంద్రాలు.. నాన్‌లోకల్ అభ్యర్థికి మూడో ర్యాంకు

*మొత్తం 46 సెంటర్లు ఏర్పాటు చేస్తే 10 -15 సెంటర్ల నుంచే మొత్తం టాపర్లున్నారు. మిగతా సెంటర్ల నుంచి ఒక్కరంటే ఒక్కరూ లేరు. టాప్ 1000లో మూడు సెంటర్ల నుంచి ఒక్కరు కూడా లేరు. ఇదేలా సాధ్యం? ఒక సెంటర్ నుంచి 970 -950 మంది రాస్తే టాప్ 500లో ఒక్కరూ లేకపోవడమేమిటి?*

*టాప్ 500లో కోఠి మహిళా కాలేజీలోని రెండు సెంటర్లలో రాసిన అభ్యర్థులే 74 మంది ఎలా ఎంపికయ్యారు?*

*టాప్ 100, టాప్ 500లో ఒక్క తెలుగు మీడియం అభ్యర్థి కూడా ఎందుకు లేరు?*

*-అభ్యర్థుల అభ్యంతరాలివి*

- ఒకే మార్కుపై చాలా మంది అభ్యర్థులు
- రీ కౌంటింగ్‌లో ఒక్క మార్కూ పెరగలే
- గ్రూప్ -1 మెయిన్స్ జీఆర్‌ఎల్ విడుదల
- టాపర్‌కు 550 మార్కులు, ఆ తర్వాత ర్యాంకర్‌కు 535.50 మార్కులు
- టాప్ 500లో లేని తెలుగు మీడియం అభ్యర్థి
- మూల్యాంకనంపై తీవ్ర అభ్యంతరాలు
- అభ్యర్థుల్లో వెల్లువెత్తుతున్న అనుమానాలు

హైదరాబాద్, మార్చి 30 (నమస్తే తెలంగాణ) : గ్రూప్ -1 మెయిన్స్ జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ (జీఆర్‌ఎల్)ను ఉగాది పర్వదినాన టీజీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 21,085 మంది అభ్యర్థుల జాబితాను కమిషన్ ప్రకటించింది. టాప్ -10లో ఆరుగురు మహిళలుండగా, నలుగురు పురుష అభ్యర్థులున్నారు. మొత్తం 900 మార్కులకు 550 మార్కులతో జనరల్ క్యాటగిరీకి చెందిన మహిళా అభ్యర్థి టాపర్‌గా నిలిచారు. ఈ ఫలితాలపై అభ్యర్థులు అనేక అనుమానాలు › 13వ పేజీలో



### గ్రూప్-1 మెయిన్స్ టాపర్‌గా లక్ష్మీదీపిక

- 550 మార్కులతో సత్తా
- సివిల్స్ ఇంటర్వ్యూకు హాజరు

హైదరాబాద్, మార్చి 30 (నమస్తే తెలంగాణ) : గ్రూప్-1 మెయిన్స్ ఫలితాల్లో గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీదీపిక కొమిరెడ్డి స్టేట్ టాపర్‌గా నిలిచింది. 900 మార్కులకు లక్ష్మీదీపిక 550 మార్కులతో › 13వ పేజీలో



# పింఛన్.. బాంచెన్!

**ఆసరా పింఛన్ల పంపిణీలో జాప్యం**

- ప్రతినెలా గత నెల పింఛనే పంపిణీ
- లబ్ధిదారులకు తప్పని ఎదురుచూపులు
- మార్చి ముగుస్తున్నా అందని సొమ్ము
- ఇప్పటికే రెండు నెలల పింఛన్ ఎగవేత
- ఇబ్బందుల్లో పండుటాకులు, దివ్యాంగులు

హైదరాబాద్, మార్చి 30 (నమస్తేతెలంగాణ): నేటితో మార్చి నెల ముగుస్తుంది. గత ఫిబ్రవరి నెలలో ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆసరా పింఛన్ సొమ్మును ఈ నెల మొదటివారంలో ఇచ్చింది. ఈ నెలలో ఇవ్వాల్సిన ఆసరా పింఛన్ సొమ్మును నెల ముగుస్తున్నా ఇవ్వనేలేదు. ఇది ఈ ఒక్క నెలలోనే కాదు. కాంగ్రెస్ సర్కార్ వచ్చాక ప్రతి నెలా ఆసరా పింఛన్ సొమ్మును ఒక నెల ఆలస్యంగా ఇస్తూ వస్తున్నది. దీంతో 'ఆసరా'పైనే ఆధారపడే లక్షలాది మంది పండుటాకులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఎదురుచూపులు తప్పడంలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతినెలా మొదటి తారీఖున పింఛన్ సొమ్మును లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. 16 నెలలు కావస్తున్నా దానిని అమలు చేయలేకపోతున్నది. దీంతో రాష్ట్రంలోని సుమారు 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పింఛన్ సొమ్ము పెంచుడు అటుంచి, నెలనెలా ఇవ్వండి › 11వ పేజీలో